క్లుప్తంగా

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా 41, వంకాయ 35, బెండ 40, పచ్చిమిర్చి 75, కాకర 38, బీర 40, క్యాలీఫ్లవర్ 23, క్యాబేజీ 13, క్యారెట్ 50. దొండ 35, ఆలు 21, ఉల్లి 19, గోకర 45, దోస 15, సొర 11, పొట్ల 18, అరటి 10, చిక్కుడు 85, అర్వి 35, మునగ 45, చిలగడదుంప 35, బీట్‌రూట్ 28, కీర 28, ఫ్రెంచ్ బీన్స్ 105, కాప్సికమ్ 65. ఈధరలు శుక్రవారం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్ల కొమ్మల తొలగింపు, పలు మరమ్మత్తు పనుల కారణంగా శుక్రవారం అస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈ హన్మంత్‌రెడ్డి తెలిపారు.

- ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు శంకర్‌నగర్, విద్యానగర్, ఓల్డ్ శంకర్‌నగర్, కిసాన్ దొడ్డి, సరోజి నగర్, శంకేశ్వరబజార్ టెంపుల్, గీతాంజలీ స్కూల్, శిశుమందిర్, ఖాజాబాగ్, విష్ణునగర్, పాము పుట్ట, ఆదర్శ్‌నగర్, మదర్సా పరిసర ప్రాంతాలు
- ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు

వాహెద్‌నగర్, వాహెద్‌నగర్ జెండా పీటీ, ఓల్డ్ మస్తాన్ గట్టీ, వాహీద్‌నగర్, ఏ టూ జెడ్, అల్ఫాలా మజీద్, న్యూవహీద్‌నగర్, ఆటో మీటర్ సీల్ ఆఫీస్, సింగరేణి పార్క్, ఆదర్శ్ నగర్ నాలా, సరస్వతీ శిశుమందిర్, సరూర్‌నగర్ చెరువు కట్ట, సింగరేణి కాలనీ గార్బ్ పీటీ పరిసర ప్రాంతాల్లో కరెంట్ ఉండదని డీఈ తెలిపారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో ఓటరు నమోదు


ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి

మలక్‌పేట: యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని మూసారంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లో గురువారం భాగ్యనగర్ జిల్లా బీజేవైఎం కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్ నూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. 9 ఏళ్ల మోదీ ప్రభుత్వ పాలనలో పేదల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. కులమతాలకు అతీతంగా ఉచితంగా వ్యాక్సిన్ అందిస్తున్న ఘనత మోదీకే దక్కిందన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గౌర దేవేందర్, కోశాధికారి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ధి

వనస్థలిపురం: ముఖ్యమంత్రి సహాయనిధితో ఎంతో మంది పేదలకు లబ్ధి చేకూరుతోందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురంలోని బీ-టైపు క్వార్టర్స్‌లో నివాసం ఉండే లక్ష్మీ మోకాళ్ల నొప్పుల సమస్యతో బాధపడుతూ ఆపరేషన్ కొరకు ఆర్థిక సహాయం కోరుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీనికిగానూ రూ. లక్ష మంజూరు కాగా దానికి సంబంధించిన ఎల్‌ఓసీని గురువారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి బాధితురాలు లక్ష్మీ కుటుంబసభ్యులకు అందజేశారు.

నేడు జల్‌పల్లిలో మంత్రి పర్యటన

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో రూ.4.16 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం మంత్రి సబితారెడ్డి శంకుస్థాపన చేయనున్నారని మున్సిపల్ కమిషనర్ ఎస్.వసంత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ వార్డులోని శ్రీశైలం హైవేపై రూ.55 లక్షల వ్యయంతో చేపట్టనున్న మంచి నీటి పైప్‌లైన్ పనులకు, రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. 14వ వార్డులో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులు, 13వ వార్డులో రూ.35 లక్షలతో సీసీ రోడ్డు, 11వ వార్డులో రూ.92.44 లక్షలతో మంచినీటి పనులు, 23వ వార్డులో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు, 24వ వార్డులో రూ.20.50 లక్షలతో సీసీ రోడ్డు, క్యూబా కాలనీలో రూ.11 లక్షలతో సీసీ రోడ్డు, రూ.5.50 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్, 25వ వార్డులో సీసీ రూ.25 లక్షలతో సీసీ రోడ్డు, 27 వ వార్డులో రూ.5.50 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్, రూ.11.60 లక్షలతో సీసీ రోడ్డు, 26వ వార్డులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు, 5వ వా ర్డులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

ట్రాఫిక్ టెర్రర్

వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్‌లో సమస్య తీవ్రం


బీఎన్‌రెడ్డినగర్ ప్రధాన రోడ్డులో బుధవారం రాత్రి ట్రాఫిక్‌జాంతో నిలచి పోయిన వాహనాలు

వనస్థలిపురం: వాణిజ్య పరంగా దినదినాభివృద్ధి చెందుతున్న వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్‌లలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతున్నాయి. వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్ ప్రధాన రహదారుల్లో పేరొందిన కంపెనీలకు చెందిన షోరూంలు, కార్పొరేట్ కళాశాలలు, స్కూళ్లు, బ్యాంకులు, హోటళ్లు, పలువాణిజ్య సముదాయాలు ఏర్పడడంతో రద్దీ ప్రాంతాలుగా మారాయి. అయితే వాణిజ్య సముదాయాలు, బ్యాంకులకు సరైన పార్కింగ్ వసతి లేకపోవడంతో వాటి వినియోగదారులు తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ఆ దారిన వెళ్ళే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు విజయవాడ జాతీయ రహదారి, నాగార్జునసాగర్ రహదారులపై చలాన్లు రాయడానికే పరిమితం అవుతున్నారు తప్ప వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్‌లలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

- వనస్థలిపురం ప్రధాన రహదారిలో ఉన్న పోలీసుస్టేషన్ ముందు స్టేషన్‌కు వచ్చేవారు, సిబ్బంది తమ వాహనాలను రోడ్డుపైనే రెండు వరుసల్లో పార్కింగ్ చేస్తుండడంతో రోడ్డు ఇరుకుగా మారి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.
- పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ వద్ద ఇదే పరిస్థితి. బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు బ్యాంకుకు సరైన పార్కింగ్ వ్యవస్థ లేకపోవడంతో తమ వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌జాంలు తప్పడం లేదు.
- వనస్థలిపురం ప్రధాన రహదారిలో ఉన్న పాఠశాలల వద్ద కూడా తరచు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. విద్యార్థులను తీసుకుపోవడానికి వచ్చే ద్విచక్ర వాహనాలు, ఆటోలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండడంతో బస్సులు, ఇతర వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.
- వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద మూడు వైపులనుంచి వచ్చే వాహనాలు జిగ్‌జాగ్‌గా వెళుతుండడంతో తరచుగా ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో వాహనదారులు ఇష్టారీతిన వెళుతున్నారు.
- వనస్థలిపురం రైతుబజారు వద్ద నాలుగు రోడ్ల కూడలిలో ఇదే పరిస్థితి. నాలుగు వైపుల నుంచి వాహనాలు జిగ్‌జాగ్‌గా వెళుతుండడంతో ట్రాఫిక్ సమస్య, ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని పెట్టాల్సిన అవసరం ఉంది.
- వనస్థలిపురం గణేష్ టెంపుల్ నుంచి బీఎన్‌రెడ్డి నగర్ చౌరస్తా వరకు రాత్రి వేళ నిత్యం ట్రాఫిక్ జాంలు ఏర్పడుతున్నాయి. ఆయా వ్యాపార సంస్థల ముందు వాహనదారులు తమ వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేస్తుండడంతో రోడ్డు కుంచించుకుపోయి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.
- బీఎన్‌రెడ్డినగర్ చైతన్యనగర్‌లో బీడీరెడ్డి గార్డెన్ సమీపంలోని చౌరస్తాలో తరచూ ట్రాఫిక్‌జాం ఏర్పడుతూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బంది లేకపోవడంతో వాహనదారులే వాహనాలను క్రమబద్ధీకరించుకోవాల్సిన పరిస్థితి.

స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నాం...

వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్‌లలో రోడ్లపై పార్కింగ్‌లతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్న విషయం నిజమే. ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణకు సరిపోనూ సిబ్బంది లేరు. ఉన్న సిబ్బంది ప్రధానంగా హైవేలపైనే విధులు నిర్వహిస్తున్నారు. బీఎన్‌రెడ్డినగర్ నుంచి వనస్థలిపురం వరకు స్పెషల్‌డ్రైవ్ చేపడుతున్నాం. రోడ్లపై పార్కింగ్ చేసినవారికి చాలాన్లు రాస్తున్నాం. రోడ్డు ఆక్రమణలను తొలగిస్తున్నాం. – బాలూ చౌహాన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, వనస్థలిపురం


వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ ముందు రోడ్డుపైకి వచ్చిన వాహనాల పార్కింగ్


వనస్థలిపురం ఎస్‌బీఐ బ్యాంక్ ముందు రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు


వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద మూడు వైపుల నుంచి వచ్చే వాహనాలు..

జనాభాకు అనుగుణంగా వసతులు ఏర్పాటు చేస్తా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: నియోజకవర్గంలో రోజురోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌళిక వసతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ శాసన సభ్యుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ రోడ్డులోని భీమానగర్ నుంచి బాలాజీనగర్ వందనపురి కాలనీ మీదుగా కేకే గార్డెన్స్ సమీపం నుంచి రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన బాక్స్‌డ్రైన్ పనులను గురువారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యంచారి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నిలిచిపోయిన బాక్సుడ్రైన్ పనులను వర్షాకాలంలోపు పూర్తిచేయాలని అధికారులు అభివృద్ధి పనులను పూర్తిచేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


హస్తినాపురంలో నిలిచిపోయిన పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అనుమతులు లేని స్కూళ్లపై చర్యలు తీసుకోండి


డీఈఓకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్‌నేత కోట్ల శ్రీనివాస్

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని టీపీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పాఠశాల అక్రమ నిర్మాణం, అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న పాఠశాలపై చర్యలు కోరుతూ గురువారం ఆయన జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అశోక్ సామ్రాట్, జిల్లా విద్యాశాఖాధికారి రోహిణిలకు వారి కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు.

రోడ్డుపక్కన ఉన్న వ్యర్థాలను తొలగించండి

నాగోలు: ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టి కుప్పలను వెంటనే తొలగించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అధికారులకు సూచించారు. కొత్తపేట డివిజన్ కమర్షియల్ టాక్స్ కాలనీలో నూతనంగా వేస్తున్నటువంటి సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పవన్‌కుమార్ గురువారం పరిశీలించారు. పాత రోడ్డును తొలగించిన అనంతరం వ్యర్థాలను రోడ్డుకు ఇరువైపులా వేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏఈ మాత్రు నాయక్‌కు ఫోన్ చేసి వ్యర్థాలను తొలగించాలని కార్పొరేటర్ కోరారు.


రోడ్డుపై ఉన్న మట్టి వ్యర్థాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

నీటి బిల్లులు అధికంగా వస్తున్నాయంటూ ఫిర్యాదు

నాగోలు: కొత్తపేట డివిజన్ పరిధిలో పేదలు నివాసం ఉండే భరత్‌నగర్ కాలనీ, రాజీవ్‌గాంధీనగర్ కాలనీలో నీటి బిల్లులు అధికంగా వస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్లెపాక యాదగిరి, బీఆర్ఎస్ కొత్తపేట డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్‌గౌడ్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే జలమండలి అధికారులతో మాట్లాడి రాజీవ్‌గాంధీనగర్, భరత్‌నగర్ కాలనీలలో బిల్లులు రాకుండా చూడాలని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉమర్ ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రారంభం కానున్న వార్డు కార్యాలయం


మన్సూరాబాద్ జడ్జెస్‌కాలనీలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న వార్డు కార్యాలయం

మన్సూరాబాద్: మన్సూరాబాద్ డివిజన్ వార్డు కార్యాలయం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించనున్నట్లు హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్‌కాలనీలోని మోడల్ మార్కెట్ కోసం నిర్మించిన భవనాన్ని వార్డు కార్యాలయంగా మార్చుతున్నామన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

మీర్‌పేట: గుండెపోటుతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి తోటి కాలనీవాసులు తమవంతు సహకారం అందించారు. మీర్‌పేట కార్పొరేషన్ నందిహిల్స్‌కు చెందిన శివ స్థానికంగా పాలు అమ్ముతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. కొన్ని రోజుల క్రితం శివ గుండెపోటుతో మృతి చెందాడు. శివ మృతితో కుటుంబం పెద్దదిక్కు కోల్పోయింది. నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక కాలనీవాసులంతా కలిసి రూ.2,12,500 జమచేసి శివ కూతురు పేరున బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈ డిపాజిట్ పత్రాలను గురువారం శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులోనూ తమ సహకారం ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు నగేష్ యాదవ్, జగన్‌మోహన్‌రావు, దుర్గయ్య, నల్లా వెంకటేశ్వర్లు, రఘునాథరెడ్డి, బట్టు శేఖర్, వెంకటాద్రి యాదవ్, విక్కీసాగర్, రాంచందర్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, రవికిరణ్, యాదగిరి రావు పాల్గొన్నారు.

నేడు పట్టణ ప్రగతి దినోత్సవం

తుక్కుగూడ: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ ప్రగతి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 8గంటలను స్థానిక బస్టాండ్‌లో ముగ్గుల పోటీలు, 11 గంటలకు మున్సిపాలిటీ వ్యాప్తంగా గత తొమ్మిదేళ్ల నుంచి చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు బ్యానర్స్, ప్లకార్డ్స్‌తో పదర్శన, ర్యాలీ అనంతరం మానవహారం, మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మున్సిపాలిటీ ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలన్నారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుంది


సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

నాగోలు: రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో కమల వికాసానికి మోర్చాలు కసరత్తు చేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. గురువారం ఎల్బీనగర్‌లోని కుషాల్‌పుడ్ కోర్టులో బీజేపీ ఏడు మోర్చాల సంయుక్త సమావేశం మహాజన్ సంపర్క్ అభియాన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచారి మాట్లాడుతూ తెలంగాణలో ఓటర్లు కమలంవైపు చూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ఇంటింటికీ తీసుకెళ్లి ప్రయోజనాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామా రంగారెడ్డి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కొత్త రవీంద్‌గౌడ్, సీనియర్ నాయకులు కటకటం నర్సింగ్ రావు, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, పవన్‌కుమార్, మంగ మధుసూదర్‌రెడ్డి, రంగా నరసింహ గుప్తా, ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, కళ్ళెం నవజీవన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించాలి


ఎంఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

హయత్‌నగర్: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లంచాలని వారికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో కార్మికులు గురువారం హయత్‌నగర్ ఎంఈఓ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ్మ మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని, ఏడు నెలలుగా బిల్లులు చెల్లించక పోవడంతో వారు అప్పులు చేసుకుని పిల్లలకు వండిపెడుతున్నారని అన్నారు. కార్మికులకు మూల వేతనాలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించి రెండు ఏండ్లు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని వెంటనే పెంచిన వేతనాలు అమలు చేయాలని డియాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వీరయ్య, వెంకటయ్య కార్మికులు రమాదేవి, మంజుల, లక్ష్మమ్మ, రంగమ్మ, నాగరాణి, మంగమ్మ, అలివేలు, అనిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

వార్డు కార్యాలయం పరిశీలన


వార్డు కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి మన్సూరాబాద్ జడ్జెస్‌కాలనీలోని వార్డు కార్యాలయాన్ని అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రజా సమస్యలు సులభంగా, వేగంగా పరిష్కరించేందుకు వార్డు కార్యాలయాలు పనిచేస్తాయన్నారు. అన్ని విభాగాల అధికారులు వార్డు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ ఈఈ రమేష్‌కుమార్, ఏఈ స్వప్న, నాయకులు పాతూరి శ్రీధర్‌గౌడ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలి


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న అరవిందరెడ్డి

ఎల్బీనగర్: బీఎన్‌రెడ్డి డివిజన్ మారుతీనగర్ కాలనీలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవిందరెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. గురువారం ఆయన కాలనీలో పాదయాత్ర నిర్వహించి రూ 20 లక్షల నిధులతో ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం అరవిందరెడ్డి మాట్లాడుతూ కాలనీవాసుల అభ్యర్థన మేరకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు దుర్గాప్రసాద్, వెంకటరెడ్డి, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా మలక్‌పేట అభివృద్ధికి కృషి

సైదాబాద్: మలక్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బలాల అన్నారు. గురువారం ఆయన సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సైదాబాద్ హౌజింగ్‌బోర్డ్ కాలనీలో పర్యటించారు. కాలనీలో నెలకొన్న పలు సమస్యల గురించి స్థానికులు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీవాసులు తెలిపిన సమస్యల గురించి సంబంధిత అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి ఆదేశాలు ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న పాల్గొన్నారు.


సైదాబాద్ హౌజింగ్‌బోర్డ్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ అరుణరవీందర్‌రెడ్డి

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


వనస్థలిపురంలో రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న డీఈ రఫీ, ఏఈ ప్రజ్ఞ

వనస్థలిపురం: వనస్థలిపురంలోని షాపింగ్ కాంప్లెక్స్ నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానికులకు ఇబ్బందులు తొలగుతాయని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. రోడ్డు విషయమై కాలనీవాసులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 13.5 లక్షలు మంజూరు చేయించారు. దీంతో గురువారం రోడ్డు పనులు ప్రారంభం కావడంతో డీఈ రఫీ, ఏఈ ప్రజ్ఞతో కలసి కాలనీవాసులు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కే.సంజయ్‌కుమార్, ఆనంద్‌రాజ్, బాల్‌రాజ్‌గుప్త, పరమేష్‌గౌడ్, ప్రసాద్ పాల్గొన్నారు.

కేంద్రానివి ప్రజావ్యతిరేక విధానాలు: రేవంత్‌రెడ్డి

- బడా వ్యాపారులకు లబ్ధి చేకూరుస్తున్న కేంద్రం
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి


రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో పార్టీలో చేరుతున్న బీజేపీ నాయకులు

బడంగ్‌పేట్: కేంద్ర ప్రభుత్వం పేదల పాలిట శాపంగా మారిందని, బడా వ్యాపారులకు లబ్ధి చేకూర్చేందుకు.. సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గురువారం సరూర్‌నగర్ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు బడంగ్‌పేట కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా.. వారికి రేవంత్ కండువాలు కప్పి ఆహ్వానించారు. మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖలీల్, డివిజన్ అధ్యక్షుడు గౌస్ పాషా, ప్రధాన కార్యదర్శి ఫరీద్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. నిత్యావసరా సరుకుల ధరలు పెరగడంతో పాటు కరోనా కష్టకాలంలో పేదలు చాలా అవస్థలు పడ్డారని, కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దింపితేనే ప్రజల కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శివప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ గల్షన్, భాస్కర్, లడ్డు, రంజిత్, పులిగౌడ్, అఫ్జల్, ఖలీల్, ఇమ్రాన్, సుధాకర్‌గౌడ్, శంకర్‌యాదవ్, సతీష్, సత్యం, రెహమాన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.